సంపుటి :02 సంచిక :270 పేజీలు :05 వెల ₹5

అక్షర దర్బార్
www.aksharadarbar.com
Voice of the people

శనివారం 03, జనవరి 2026

## రేపు మేడారానికి పొంగులేటి



## వృత్తి విద్యతో నిరుద్యోగులకు ఉపాధి

భూపాలపల్లి సింగరేణి జీఎం రాజేశ్వర్ రెడ్డి



# ప్రారంభానికి కలెక్టరేట్ రెడీ



- ఇప్పటికే తొంభై శాతానికి పైగా పనులు పూర్తి
- సాధ్యమైనంత త్వరలో పూర్తికానున్న మిగులు పనులు
- మామునూరు ఎయిర్ పోర్ట్ కోసం పూర్తయిన భూసేకరణ

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) నిర్మాణం పనులు తుది దశకు చేరాయి. ఇప్పటివరకు దాదాపు తొంబై శాతానికి పైగా పనులు పూర్తయ్యాయి. చివరగా ఇంకా కొన్ని పనులు మిగిలి ఉన్నాయి. ఈ మిగులు పనులు కూడా సాధ్యమైనంత త్వరలో పూర్తికాగలవు. కలెక్టరేట్ ప్రారంభోత్సవానికి సిద్ధమవుతుందని చెప్పవచ్చని వరంగల్ జిల్లా కలెక్టర్ డా సత్యశారద అన్నారు. వరంగల్ లో నిర్మాణంలో ఉన్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పనులపై కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఆమె చెప్పారు. ఇక్కడి ఎంజీఎం ఆసుపత్రిలో వైద్య సేవలను మెరుగుపరిచే దిశగా ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. మామునూరు ఎయిర్ పోర్ట్ నిర్మాణం కోసం అవసరమైన భూమిని సేకరించడం పూర్తయిందని స్పష్టం చేశారు. వరంగల్ లో ఇన్నర్ రింగ్ రోడ్డు (ఐఆర్ఆర్) నిర్మాణం కోసం భూ సేకరణ యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతుందని వెల్లడించారు. కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ లో పనిచేస్తున్న మహిళల కోసం తాజాగా వరంగల్ నుంచి ఒక ఆర్టీసీ బస్సును సమకూర్చినట్లు చెప్పారు. జిల్లాలో యూరియా కొరతలేదని, రైతులకు అవసరమైన యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. వరంగల్ జిల్లాలో ప్రభుత్వ ప్రాధాన్య అంశాలపై శనివారం జిల్లా కలెక్టర్ డా సత్యశారద 'అక్షరదర్బార్' తో మాట్లాడారు. ఇంకా ఏమన్నారంటే ఆమె మాటల్లో..

- అక్షరదర్బార్, వరంగల్

- సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పనులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి
- ఎంజీఎం ఆసుపత్రిలో వైద్య సేవల మెరుగుకు ప్రణాళిక
- ఇన్నర్ రింగ్ రోడ్డు కోసం కొనసాగుతున్న భూసేకరణ
- గ్రీన్ ఫీల్డ్ హైవే కోసం భూసేకరణ కంప్లీట్
- జిల్లాలో యూరియా కొరత లేదు. రైతులకు అందుబాటులో యూరియా నిల్వలు
- మహిళల కోసం వరంగల్ నుంచి కేఎంటీపీకి ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సు
- 'అక్షరదర్బార్' తో వరంగల్ జిల్లా కలెక్టర్ డా సత్యశారద

2

## ఏసీబీ వలలో ఇద్దరు ఫారెస్ట్ అధికారులు

- లంచం తీసుకుంటుండగా సెక్షన్ ఆఫీసర్, రేంజీ ఆఫీసర్ పట్టివేత
- మరో రేంజీ ఆఫీసర్‌పై సస్పెన్షన్ వేటు
- ఒకే రోజు మూడు ఘటనలతో భద్రాద్రి జిల్లాలో కలకలం



## నెత్తురోడిన దండకారణ్యం

- సుక్మా, బీజాపూర్ జిల్లాల్లో వేర్వేరుగా ఎన్‌కౌంటర్లు
- సుక్మా ఎన్‌కౌంటర్‌లో 12 మంది మావోయిస్టులు మృతి
- మృతుల్లో పార్టీ అగ్రనేత సచిన్ మంగ్డూ
- బీజాపూర్ ఎదురుకాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృత్యువాత
- మృతుల్లో మరో అగ్రనేత హుంగా మడ్కం
- ఈ ఏడాది ఆరంభంలోనే మావోయిస్టు పార్టీకి కోలుకోలేని దెబ్బ

### తుపాకుల మోతతో దద్దరిల్లిన ఛత్తీస్‌గఢ్ అడవులు

4

ఛత్తీస్‌గఢ్ దండకారణ్యం మరోసారి నెత్తురోడింది. మావోయిస్టులు, భద్రతా దళాలకు మధ్య భీకర పోరు జరిగింది. ఇరువర్గాల మధ్య జరిగిన కాల్పులతో ఆ ప్రాంతం యుద్ధభూమిని తలపించింది. సుక్మా, బీజాపూర్ జిల్లాల్లో రెండు వేర్వేరు చోట్ల జరిగిన ఈ ఎదురుకాల్పుల్లో 14 మంది మావోయిస్టులు మృతిచెందారు. సుక్మా జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 12 మంది మావోయిస్టులు మృతిచెందగా, మృతుల్లో పార్టీ అగ్రనేత కొంటా ఏరియా కమిటీ డివిజనల్ సభ్యుడు సచిన్ మంగ్డూ ఉన్నాడు. గతేడాది ఏఎస్పీ ఆకాశ్‌రావు హత్యకు కారణమైన మావోయిస్టు పార్టీ కొంటా ఏరియా కమిటీ దళాన్ని బలగాలు తుడిచిపెట్టి ప్రతీకారం తీర్చుకున్నాయి. మరోవైపు బీజాపూర్ ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు మృతిచెందగా, మృతుల్లో పార్టీ అగ్రనేత హుంగా మడ్కం కూడా ఉన్నాడు. ఈ ఏడాది ఆరంభంలోనే జరిగిన ఈ భారీ ఎన్‌కౌంటర్ మావోయిస్టులకు గట్టి దెబ్బ. - అక్షరదర్బార్, రాయ్‌పూర్



# ప్రారంభానికి కలెక్టరేట్ రెడీ

- సాధ్యమైనంత త్వరలో పూర్తికానున్న మిగులు పనులు
- మామునూరు ఎయిర్ పోర్ట్ కోసం పూర్తయిన భూసేకరణ
- సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పనులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి
- ఎంజీఎం ఆసుపత్రిలో వైద్య సేవల మెరుగుకు ప్రణాళిక
- ఇన్నర్ రింగ్ రోడ్డు కోసం కొనసాగుతున్న భూసేకరణ
- గ్రీన్ ఫీల్డ్ హైవే కోసం భూసేకరణ కంప్లీట్
- జిల్లాలో యూరియా కొరత లేదు.. రైతులకు అందుబాటులో యూరియా నిల్వలు
- మహిళల కోసం వరంగల్ నుంచి కేఎంటీపీకి ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సు
- 'అక్షరదర్బార్' తో వరంగల్ జిల్లా కలెక్టర్ డా సత్యశారద

## ఇప్పటికే తొంబై శాతానికి పైగా పనులు పూర్తి



సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) నిర్మాణం పనులు తుది దశకు చేరాయి. ఇప్పటివరకు దాదాపు తొంబై శాతానికి పైగా పనులు పూర్తయ్యాయి. చివరగా ఇంకా కొన్ని పనులు మిగిలి ఉన్నాయి. ఈ మిగులు పనులు కూడా సాధ్యమైనంత త్వరలో పూర్తికాగలవు. కలెక్టరేట్ ప్రారంభోత్సవానికి సిద్ధమవుతుందని చెప్పవచ్చని వరంగల్ జిల్లా కలెక్టర్ డా సత్యశారద అన్నారు. వరంగల్ లో నిర్మాణంలో ఉన్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పనులపై కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఆమె చెప్పారు. ఇక్కడి ఎంజీఎం ఆసుపత్రిలో వైద్య సేవలను మెరుగుపరిచే దిశగా ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. మామునూరు ఎయిర్ పోర్ట్ నిర్మాణం కోసం అవసరమైన భూమిని సేకరించడం పూర్తయిందని స్పష్టం చేశారు. వరంగల్ లో ఇన్నర్ రింగ్ రోడ్డు (ఐఆర్ఆర్) నిర్మాణం కోసం భూ సేకరణ యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతుందని వెల్లడించారు. కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ లో పనిచేస్తున్న మహిళల కోసం తాజాగా వరంగల్ నుంచి ఒక ఆర్టీసీ బస్సును సమకూర్చినట్లు చెప్పారు. జిల్లాలో యూరియా కొరతలేదని, రైతులకు అవసరమైన యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. వరంగల్ జిల్లాలో ప్రభుత్వ ప్రాధాన్య అంశాలపై శనివారం జిల్లా కలెక్టర్ డా సత్యశారద 'అక్షరదర్బార్' తో మాట్లాడారు. ఇంకా ఏమన్నారంటే ఆమె మాటల్లో..

-అక్షరదర్బార్, వరంగల్

### చివరి దశలో పనులు

వరంగల్ లో ప్రభుత్వం చేపట్టిన కలెక్టరేట్ పనులు చివరి దశలో ఉన్నాయి. ఇప్పటికే 90 శాతానికి పైగా పనులు పూర్తయ్యాయి. చిన్నచిన్న పనులు మిగిలి ఉన్నాయి. కొద్ది రోజుల్లో అవి కూడా పూర్తవుతాయి. మొత్తానికి కలెక్టరేట్ ప్రారంభానికి రెడీ అవుతుంది. ఇది ప్రారంభమైతే ప్రస్తుతం వరంగల్ జిల్లాలోని కార్యాలయాలన్నింటికి సరిపోతుంది. ప్రస్తుతం అద్దె భవనాల్లో పనిచేస్తున్న జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలన్ని కూడా ఈ కలెక్టరేట్ లోకి వస్తాయి.

### ప్రభుత్వం ఫోకస్

వరంగల్ లో 24 అంతస్తులతో చేపట్టిన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణ పనుల పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. సాధ్యమైనంత త్వరలో ఈ హాస్పిటల్ నిర్మాణ పనులను పూర్తి చేయాలనే లక్ష్యంతో ఉంది. ఈ హాస్పిటల్ నిర్మాణానికి సంబంధించి ఒక కలెక్టర్ గా తాను చేయాల్సిన పనులను కూడా చేయటం జరుగుతుంది. ప్రభుత్వం స్పెషల్ ఫోకస్ పెట్టినందున త్వరలోనే ఈ హాస్పిటల్ నిర్మాణ పనులు పూర్తయ్యే అవకాశం ఉంది.

### ఎయిర్ పోర్టు కోసం..

మామునూరు ఎయిర్ పోర్ట్ నిర్మాణం కోసం అవసరమైన భూసేకరణ పూర్తయింది. కావలసిన భూమిని యుద్ధ ప్రాతిపదికన సేకరించడం జరిగింది. గతంలో ఉన్న భూమికి తోడుగా ప్రస్తుతం భూమిని ప్రైవేటు వ్యక్తుల నుంచి సేకరించడం జరిగింది. రైతులు సహా అందరూ సహకరించారు. ఎయిర్ పోర్ట్ నిర్మాణం కోసం భూసేకరణ వందశాతం కంప్లీట్ అయింది.

### వైద్య సేవల మెరుగుకు ప్లాన్

వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ లో వైద్య సేవలను మెరుగు పరిచే దిశగా ప్రణాళిక సిద్ధమవుతుంది. ఇక్కడ వైద్య సేవలను మెరుగుపరిచేందుకు కావాల్సిన మౌలిక వసతులపై యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని హాస్పిటల్ సూపరింటెండెంట్ కు చెప్పాం. ప్లాన్ తయారవుతుంది. యాక్షన్ ప్లాన్ రెడీ కాగానే ఎంజీఎం ఆసుపత్రిలో వైద్య సేవలను మెరుగుపరిచే దిశగా పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లడం జరుగుతుంది. ఇప్పటికే ఎంజీఎం ఆసుపత్రిలో ప్రవేశపెట్టిన ఫిర్యాదుల పెట్టెలా ద్వారా ఆశించిన రిజల్ట్ వస్తుంది. ఎంజీఎం ఆసుపత్రిలోని పోస్ట్ మార్టంలో కూడా వసతులను మెరుగుపరచడం జరిగింది.

### గ్రీన్ ఫీల్డ్ హైవే కోసం

గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం కోసం జిల్లాలో భూసేకరణ పూర్తయింది. జిల్లాలో మొత్తం 18 గ్రామాల్లో 38 కిలోమీటర్లు గ్రీన్ ఫీల్డ్ హైవే కోసం 176 హెక్టర్ల భూమిని సేకరించాల్సి ఉండగా కంప్లీట్ అయింది గీసుకొండ మండలంలోని మచ్చాపూర్ గ్రామంలో మాత్రం ఆర్బిట్రేషన్ జరగాల్సి ఉంది. భూసేకరణ పూర్తయింది. అలాగే వరంగల్ లో ఇన్నర్ రింగ్ రోడ్డు కోసం ఫేస్- వన్ లో భూసేకరణ తుది దశకు చేరింది. ఫేస్- టూ లో భూ సేకరణ ప్రక్రియ కొనసాగుతుంది. సాధ్యమైనంత త్వరలో ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి సంబంధించిన భూసేకరణ కూడా పూర్తి చేసే దిశగా ముందుకు వెళ్లడం జరుగుతుంది.

### వరంగల్ నుంచి కేఎంటీపీకి బస్సు

గీసుకొండ మండలంలోని కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ (కేఎంటీపీ) లో ఇప్పటికే గణేశా, యంగ్ వన్ కంపెనీలు ఉత్పత్తి ప్రారంభించాయి. గణేశ కంపెనీ గతంలోనే ఉత్పత్తిని మొదలుపెట్టగా ఆ తర్వాత యంగ్ వన్ ఇటీవల ఉత్పత్తిని ప్రారంభించింది. కైటెక్స్ కంపెనీలో ట్రయల్ రన్ జరుగుతుంది. తాజాగా ఈ పార్కులో గీసుకొండ, సంగెంతో పాటు పరిసర మండలాల్లోని గ్రామాల నుంచి సుమారు 300 మంది మహిళలు కుట్టు పనిలో చేరారు. వీరి కోసం తాజాగా ప్రత్యేకంగా వరంగల్ నుంచి కేఎంటిపి వరకు ఆర్టీసీ బస్సు వసతి కల్పించడం జరిగింది. కేఎంటీపీలో టౌన్ షిప్ పనులు చురుగ్గా సాగుతున్నాయి. స్కూల్ బిల్డింగ్ తయారవుతుంది. కేఎంటిపిలో వివిధ అభివృద్ధి పనులు కూడా వేగంగా జరుగుతున్నాయి.



### యూరియా కొరత లేదు

జిల్లాలో యూరియా కొరత లేదు. రైతులకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయి. యూరియా కోసం రైతులు ఇబ్బంది పడకుండా, కొరత సమస్య తలెత్కకుండా ఉండేందుకు ప్రతి మండలానికి ఒక జిల్లా స్థాయి అధికారిని స్పెషల్ ఆఫీసర్ గా నియమించడం జరిగింది. యూరియా నిల్వలను కూడా ప్రతిరోజు డిస్ ప్లే చేయటం జరుగుతుంది. ప్రధానంగా యూరియా కోసం రైతులు ఇబ్బంది పడకుండా తగిన చర్యలు తీసుకుంటున్నాం.

# ఉపాధి హామీ సామాజిక తనిఖీ
## సిబ్బందికి జరిమానా




అక్షర దర్బార్, మొగుళ్ళపల్లి: జాతీయ ఉపాధి హామీ పథకం పనులపై శనివారం ఎంపీడీవో కార్యాలయంలో సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. రూ. 3.29 కోట్లతో జరిగిన పనులను ఆరు బృందాలు పరిశీలించాయి. పనుల్లో అవకతవకలకు పాల్పడిన కింది స్థాయి సిబ్బందికి రూ. 21,000 జరిమానా విధించినట్లు డిఆర్డిఏ పిడి బాలకృష్ణ తెలిపారు. ఎంపీడీవో సురేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం కేంద్రంగా 'లా' కాలేజీ ఏర్పాటు చేయాలి

అక్షర దర్బార్, భద్రాచలం : ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసీ విద్యార్థుల సౌకర్యార్థం భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాలను (లా కాలేజీ) ఏర్పాటు చేయాలని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి డిమాండ్ చేశారు. శనివారం కొమరం భీమ్ కాలనీలో జరిగిన ఆదివాసీల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్థిక స్తోమత లేక ఆదివాసీ బిడ్డలు ఉన్నత చదువులకు దూరమవుతున్నారని, సొంత గడ్డపై న్యాయ విద్య అందుబాటులోకి వస్తే తమ హక్కుల కోసం పోరాడే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం స్పందించకుంటే ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.





## నడికూడ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా రవీందర్ యాదవ్

అక్షర దర్బార్, పరకాల: పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో సర్పంచుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నార్లపూర్ గ్రామ సర్పంచ్ పెద్ద బోయిన రవీందర్ యాదవ్‌ను మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా పెండ్లి లక్ష్మి, కార్యదర్శిగా కొంగటి తిరుపతి, ఉపాధ్యక్షుడిగా రాజు జగత్ ప్రకాష్‌లను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అప్పం కుమార్ స్వామి, వివిధ గ్రామాల సర్పంచులు, మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.



## అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన సర్పంచ్ స్వప్న సురేష్

అక్షర దర్బార్, దుగ్గొండి: గుడి మహేశ్వరం గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సర్పంచ్ కూరతోట స్వప్న సురేష్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరును, గర్భిణీలకు అందించే ఆహార మెనూను పరిశీలించారు. విధుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని టీచర్లు, ఆయా సిబ్బందిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## బాలాజీ విద్యాసంస్థల్లో సావిత్రిబాయి పూలే జయంతి

అక్షర దర్బార్, నర్సంపేట: బాలాజీ టెక్నో స్కూల్, అక్షర ద స్కూల్, బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూళ్లలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఏ. రాజేంద్రప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి అని, ఆమె కృషి వల్లే నేడు మహిళలు విద్యావంతులవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వనజ, రాజేశ్వర్ రెడ్డి, ప్రిన్సిపాళ్లు పరిమళ, ఆర్. జ్యోతి, జి. భవాని పాల్గొన్నారు.




## వితంతువులకు చీరలు, దుప్పట్ల పంపిణీ

అక్షర దర్బార్, నూగూరు వెంకటాపురం: గ్రేస్ సర్వీస్ సొసైటీ మండల కోఆర్డినేటర్ జి. ప్రేమ్ రాజు ఆధ్వర్యంలో రాక్ చర్చిలో 200 మంది వితంతువులకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. బిసి మల్రిగూడెం సర్పంచ్ ఎస్. రాజేశ్వరి వీటిని అందజేశారు. కార్యక్రమంలో పాస్టర్లు కాల ప్రసాద్, సత్యానందం, నతానియల్, నెహెమ్యా, కృపానిధి పాల్గొన్నారు.



# నియోజకవర్గంలో నకిలీ ఓట్లను తొలగించాలి: గండ్ర

అక్షర దర్బార్, భూపాలపల్లి: ఓటర్ల జాబితాలో భారీగా నకిలీ ఓట్లు నమోదయ్యాయని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి ఆరోపించారు. శనివారం జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించిన ఆయన.. 22వ వార్డులో ఒకే ఇంటి నెంబర్‌పై వందల సంఖ్యలో ఓట్లు ఉన్నాయని ఆధారాలు చూపారు. తక్షణమే విచారణ జరిపి నకిలీ ఓట్లను తొలగించకపోతే ధర్నా చేస్తామని, రాబోయే ఎన్నికలను అడ్డుకుంటామని హెచ్చరించారు.




## బస్తీ బాటలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి

అక్షర దర్బార్, భూపాలపల్లి: భూపాలపల్లి మున్సిపాలిటీ 17వ వార్డు సుభాష్ కాలనీలో పట్టణ అధ్యక్షుడు కటకం జనార్దన్ అధ్యక్షతన 'బస్తీ బాట' కార్యక్రమం నిర్వహించారు. ఇందులో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ మాజీ ఛైర్పర్సన్ గండ్ర జ్యోతి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గండ్ర మాట్లాడుతూ.. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో జి.వో 76 తెచ్చి ఇళ్లకు పట్టాలు ఇచ్చామని, బస్ డిపో, డిగ్రీ కాలేజీలు, మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేశామని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను 420 హామీలతో మోసం చేస్తోందని విమర్శించారు.






## నూతన ప్రజాప్రతినిధులను సన్మానించిన నాగుర్ల వెంకటేశ్వరరావు

అక్షర దర్బార్, పరకాల: నడికూడ సర్పంచ్ కుడ్ల మలహలరావు, వరికోల్ ఉపసర్పంచ్ మురాల భుజంగరావులను ఆరే సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నాగుర్ల వెంకటేశ్వరరావు హనుమకొండలో ఘనంగా సన్మానించారు. గ్రామాభివృద్ధికి నిబద్ధతతో పనిచేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు లోకటి నాగేష్, వరికెల కిషన్ రావు, మోకిడి రాజు తదితరులు పాల్గొన్నారు.



## అక్షరాయుధంతో సమాజాన్ని మేల్కొల్పిన పూలే

అక్షర దర్బార్, ములుగు: తాడ్వాయి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతిని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించారు. ఎస్ఓ పుష్పనీలా మాట్లాడుతూ.. కుల వ్యవస్థకు వ్యతిరేకంగా, సామాజిక సమానత్వం కోసం పూలే చేసిన కృషిని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సుజాత, నాగమ్మ, మంజుల, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.



**మండలవ్యాప్తంగా సావిత్రిబాయి పూలే జయంతి**

అక్షర దర్బార్, దుగ్గొండి: మండలంలోని మల్రిపల్లి, శివాజీ నగర్, మైసంపల్లి, గుడి మహేశ్వరం తదితర గ్రామాల్లో పూలే జయంతి నిర్వహించారు. సర్పంచులు సుజాత సుధాకర్, బండారి రమేష్, స్వప్న సురేష్, నాగరాజు, ఇంద్రదేవ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి చిత్రపటానికి నివాళులర్పించి ఆమె సేవలను కొనియాడారు.

**వెంకటాపురంలో..**

అక్షర దర్బార్, నూగూరు వెంకటాపురం: మండల కేంద్రంలోని చక్రి మీ సేవలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. నిర్వాహకులు చిట్యాల రోజా, చక్రి పూలే చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కట్ చేశారు. నేటి ఆధునిక కాలంలో స్త్రీలు అన్ని రంగాల్లో రాణించడానికి పూలే దంపతులే కారణమని పేర్కొన్నారు. కార్యక్రమంలో సోనీ, శ్రీరామ్, నెహ్రూ గాంధీ తదితరులు పాల్గొన్నారు.




## గుత్తి కోయగూడెంలో దుప్పట్ల పంపిణీ

అక్షర దర్బార్, వెంకటాపూర్: యూత్ ఫర్ సేవా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మంత్రి సీతక్క సూచనల మేరకు గుత్తి కోయగూడెం ప్రజలకు దుప్పట్లు, సోలార్ లైట్లు, నిత్యావసరాలు పంపిణీ చేశారు. డిసిసి ప్రధాన కార్యదర్శి మిల్కూరి ఐలయ్య, ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షుడు మామిడిశెట్టి కోటి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కాగిత రవి, చెన్నోజ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## సొంత నిధులతో పారిశుధ్య పనులు చేయించిన సర్పంచ్ ఇంద్రదేవ్

అక్షర దర్బార్, దుగ్గొండి: ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాభివృద్ధి సాధ్యమని మైసంపల్లి సర్పంచ్ వేముల ఇంద్రదేవ్ అన్నారు. శనివారం ఆయన తన సొంత నిధులతో ఎస్సీ కాలనీలోని హనుమాన్ గుడి రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముళ్ల పొదలు, చెత్తను తొలగింపజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బొల్లంపెల్లి ఆనందం, గ్రామ పెద్దలు గంగారపు సారయ్య, ఈద రాజు పాల్గొన్నారు.



## తిరుమలాపూర్ నూతన పాలకవర్గానికి సన్మానం

అక్షర దర్బార్, చిట్యాల: సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా తిరుమలాపూర్ గ్రామ పంచాయితీ నూతన పాలకవర్గాన్ని ప్రాథమిక పాఠశాల హెచ్.ఎం నాగరాజు, టీచర్ శిరీష ఘనంగా సన్మానించారు. సర్పంచ్ జన్నె సురేష్, ఉప సర్పంచ్ నల్ల అశోక్, వార్డు మెంబర్లు పద్మ, వనమాల, సుమత, భిక్షపతి, సురేష్, మౌనిక, రమేష్‌లను సత్కరించారు. సెక్రటరీ రాజేష్ పాల్గొన్నారు.



### రోడ్డు ప్రమాదాల నివారణ
## ప్రతి ఒక్కరి బాధ్యత

అక్షర దర్బార్, భూపాలపల్లి : దేశాభివృద్ధికి అవరోధంగా మారుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టడం మనందరి బాధ్యతని జిల్లా రవాణా అధికారి మహమ్మద్ సంధాని అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవంలో భాగంగా 5 ఇంక్లైన్‌లో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రమాదాల్లో 80 శాతం మంది యువతే ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. క్షత గాత్రులను ఆస్పత్రికి చేర్చిన వారికి కేంద్రం 'గుడ్ సమారిటన్' కింద రూ. 25 వేల పారితోషికం ఇస్తుందని తెలిపారు.




### పరకాల మున్సిపాలిటీపై
## గులాబీ జెండా ఎగరాలి

అక్షర దర్బార్, హనుమకొండ : రాబోయే పరకాల మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ క్లీన్ స్వీప్ చేయడమే లక్ష్యంగా పనిచేయాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కార్యకర్తలకు సూచించారు. శనివారం హనుమకొండలోని ధర్మారెడ్డి నివాసంలో పార్టీ శ్రేణులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని వివరించాలని, కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు.



## సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయం

అక్షర దర్బార్, చిట్యాల : దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అందరికీ ఆదర్శప్రాయమని చిట్యాల తహసీల్దార్ ఇమామ్ బాబా షేక్ అన్నారు. శనివారం చిట్యాలలో నిర్వహించిన పూలే జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన ప్రతిభ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. అలాగే నూతనంగా ఎన్నికైన సర్పంచ్ టౌటం లక్ష్మి, ఉప సర్పంచ్ వెంకటేష్ గౌడ్‌లను అంబేద్కర్ సంఘం ప్రతినిధులు సన్మానించారు.



### నూతన సర్పంచులకు
## ఆరె సంక్షేమ సంఘం సన్మానం

అక్షర దర్బార్, శాయంపేట : గ్రామాల్లోని ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నూతన సర్పంచులు పనిచేయాలని ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెట్టుపల్లి శివాజీ పిలుపునిచ్చారు. శాయంపేట మండలంలోని పలు గ్రామాల్లో కొత్తగా ఎన్నికైన ఆరె కుల సర్పంచులను, ఉప సర్పంచులను సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఉత్తమ పంచాయతీలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దుర్నాల రమ, సుప్రియ వినయ్, కూకిడి శివాజీ తదితరులు పాల్గొన్నారు.



# కొండగట్టు అంజన్నే నన్ను కాపాడాడు !

- అంజన్నే నాకు ఆధ్యాత్మిక బలం
- తెలంగాణ నుంచే నేను పోరాట పటిమ నేర్చుకున్నా
- ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్





అక్షరదర్బార్, జగిత్యాల: రాజకీయాల్లో తనకు అవసరమైన పోరాట పటిమ, చైతన్యం, తెగింపు వంటివన్నీ తెలంగాణ నేల నుంచే వచ్చాయని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ కొనియాడారు. కష్టకాలంలో తనకు ఆధ్యాత్మిక బలం ఉన్నది కొండగట్టు అంజన్నేనని పేర్కొన్నారు. ఓ విద్యుత్ ప్రమాదం నుంచి అంజన్నే తనను కాపాడాడని భావోద్వేగానికి లోనయ్యారు. అందుకే ఈ క్షేత్రం తనకు పునర్జన్మ నిచ్చిందని పేర్కొన్నారు. జగిత్యాల జిల్లాలోని కొండగట్టు ఆంజనేయ స్వామిని శనివారం ఆయన దర్శించుకున్నారు. అనంతరం కొండగట్టు అంజన్న సన్నిధిలో నిర్వహించిన జనసేన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజమని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. వంద మైళ్ల ప్రయాణం కూడా ఒక్క అడుగుతోనే ప్రారంభమవుతుందని గుర్తు చేశారు. తెలంగాణ సమాజం ఇచ్చే స్ఫూర్తి తనను ఎప్పుడూ ముందుకు నడిపిస్తుందని చెప్పారు. ఓటమి ఎదురైనా భయపడకుండా పోటీ చేసే మనస్తత్వం జనసేన శ్రేణుల్లో పెరగాలని పవన్ కళ్యాణ్ సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం జనసైనికులు ఎప్పుడూ ముందుండాలని పిలుపునిచ్చారు. ప్రజల మధ్య ఉండి పనిచేసినప్పుడే రాజకీయ అనుభవం వస్తుందని వివరించారు. వ్యక్తులపై కాకుండా కేవలం ప్రజా వ్యతిరేక విధానాలపైనే తమ పోరాటం సాగుతుందని స్పష్టం చేశారు. వ్యక్తిగతంగా తనకు ఎవరూ శత్రువులు కాదని ఆయన చెప్పారు.

# నెత్తురోడిన దండకారణ్యం



**తుపాకుల మోతతో దద్దరిల్లిన ఛత్తీస్‌గఢ్ అడవులు**

- సుక్మా, బీజాపూర్ జిల్లాల్లో వేర్వేరుగా ఎన్‌కౌంటర్లు
- సుక్మా ఎన్‌కౌంటర్‌లో 12 మంది మావోయిస్టులు మృతి
- మృతుల్లో పార్టీ అగ్రనేత సచిన్ మంగ్డూ
- బీజాపూర్ ఎదురుకాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృత్యువాత
- మృతుల్లో మరో అగ్రనేత హుంగా మడ్కం
- ఈ ఏడాది ఆరంభంలోనే మావోయిస్టు పార్టీకి కోలుకోలేని దెబ్బ



అక్షరదర్బార్, రాయ్‌పూర్: ఛత్తీస్‌గఢ్ దండకారణ్యం మరోసారి నెత్తురోడింది. మావోయిస్టులు, భద్రతా దళాలకు మధ్య భీకర పోరు జరిగింది. ఇరువర్గాల మధ్య జరిగిన కాల్పులతో ఆ ప్రాంతం యుద్ధభూమిని తలపించింది. సుక్మా, బీజాపూర్ జిల్లాల్లో రెండు వేర్వేరు చోట్ల జరిగిన ఈ ఎదురుకాల్పుల్లో 14 మంది మావోయిస్టులు మృతిచెందారు. సుక్మా జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 12 మంది మావోయిస్టులు మృతిచెందగా, మృతుల్లో పార్టీ అగ్రనేత కొంటా ఏరియా కమిటీ డివిజనల్ సభ్యుడు సచిన్ మంగ్డూ ఉన్నాడు. గతేడాది ఏఎస్పీ ఆకాశ్‌రావు హత్యకు కారణమైన మావోయిస్టు పార్టీ కొంటా ఏరియా కమిటీ దళాన్ని బలగాలు తుడిచిపెట్టి ప్రతీకారం తీర్చుకున్నాయి. మరోవైపు బీజాపూర్ ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు మృతిచెందగా, మృతుల్లో పార్టీ అగ్రనేత హుంగా మడ్కం కూడా ఉన్నాడు. ఈ ఏడాది ఆరంభంలోనే జరిగిన ఈ భారీ ఎన్‌కౌంటర్ మావోయిస్టులకు గట్టి దెబ్బ.

### సుక్మా జిల్లాలో మొదటి ఎన్‌కౌంటర్

సుక్మా జిల్లాలోని దక్షిణ బస్తర్ అటవీప్రాంతంలో మావోయిస్టులు సమావేశమయ్యారన్న పక్కా సమాచారంతో ఛత్తీస్‌గఢ్ పోలీస్ ఉన్నతాధికారులు అప్రమత్తమయ్యారు. కిష్టారం పోలీస్‌స్టేషన్ పరిధిలోని పాములూరు సమీపంలో భద్రతా బలగాలను మోహరింపజేసి సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలో శనివారం తెల్లవారుజామున భద్రతా బలగాలకు మావోయిస్టులు తారసపడ్డారు. లొంగిపోవాలని పోలీసులు హెచ్చరించినా మావోయిస్టులు లొంగిపోకుండా, కాల్పులు ప్రారంభించారు. అప్రమత్తమైన భద్రతా బలగాలు ఎదురుకాల్పులు ప్రారంభించాయి. ఇరువర్గాల మధ్య గంటల తరబడి కాల్పులు సాగాయి. భద్రతా దళాల తాకిడికి తాళలేని మావోయిస్టులు దట్టమైన అటవీప్రాంతంలోకి పరారయ్యారు. అనంతరం జవాన్లు ఆ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఘటనా స్థలంలో 12 మంది మావోయిస్టుల మృతదేహాలను గుర్తించారు. మృతుల్లో మావోయిస్టు పార్టీ కొంటా ఏరియా కమిటీ డివిజనల్ సభ్యుడు సచిన్ మంగ్డూ ఉన్నాడు. మంగ్డూ గతంలో ఎన్నో దాడులకు సూత్రధారిగా ఉన్నట్లు పోలీసులు చెప్తున్నారు. సుక్మా జిల్లా ఎస్పీ కిరణ్‌చవాన్ ఈ ఆపరేషన్‌ను స్వయంగా పర్యవేక్షించారు. ఎదురుకాల్పుల అనంతరం కూడా ఆ ప్రాంతంలో గాలింపు చర్యలు మరింత ముమ్మరం చేశామని ఎస్పీ వెల్లడించారు. తప్పించుకున్న మావోయిస్టుల కోసం డ్రోన్ల సాయంతో వేట కొనసాగిస్తున్నామని తెలిపారు.

### బీజాపూర్ జిల్లాలో రెండో ఎన్‌కౌంటర్

బీజాపూర్ జిల్లాలోని దక్షిణ అటవీ ప్రాంతంలో కూడా మరో ఎన్‌కౌంటర్ జరిగింది. శనివారం తెల్లవారుజామున కూంబింగ్ ఆపరేషన్‌లో ఉన్న జవాన్లకు మావోయిస్టులు తారసపడ్డారు. జవాన్లను చూసిన మావోయిస్టులు వెంటనే కాల్పులు ప్రారంభించారు. అప్రమత్తమైన జవాన్లు ఎదురుకాల్పులకు దిగారు. ఇరువర్గాల మధ్య సుమారు అరగంట పాటు భీకరపోరు జరిగింది. అనంతరం మావోయిస్టులు అక్కడి నుంచి పరారవగా, జవాన్లు ఆ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఘటనా స్థలంలో ఇద్దరు మావోయిస్టుల మృతదేహాలను గుర్తించారు. మృతుల్లో మావోయిస్టు పార్టీ అగ్రనేత హుంగా మడ్కం కూడా ఉన్నట్లు సమాచారం. జవాన్లు ఘటనా స్థలంలో భారీగా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఆ ప్రాంతంలోని మావోయిస్టుల గుడారాలు, ఇతర సామగ్రిని ధ్వంసం చేశారు. ఘటనా స్థలంలో మూడు ఏకే-47 రైఫిళ్లు, ఇన్సాస్ తుపాకులు, ఎస్ఎల్ఆర్ ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. 2026 మార్చి 31 నాటికి దేశంలో మావోయిస్టు పార్టీని పూర్తిగా తుడిచిపెట్టాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న సంగతి తెలిసిందే. దీనిలో భాగంగానే భద్రతా బలగాలు అడవులను జల్లెడ పడుతున్నాయి. డిసెంబర్ చివరి నాటికి బస్తర్ డివిజన్‌లో జరిగిన ఎదురుకాల్పుల్లో 285 మంది మావోయిస్టులు మృతిచెందారు.

### ఉప్పరపల్లి విద్యార్థులకు
## క్రీడా దుస్తుల పంపిణీ

అక్షర దర్బార్, కేసముద్రం : విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని చదువుకోవాలని రైల్వే సీఐ బుర్ర సురేష్ అన్నారు. బుర్ర సాయిలు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కేసముద్రం మండలం ఉప్పరపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శనివారం రూ. 60 వేల విలువైన క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. విద్యార్థులకు భవిష్యత్తులో కెరీర్ గైడెన్స్ అందించేందుకు తమ వంతు సహకారం అందిస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.






# మీ గొంతుక!
# మీ నమ్మకం!

## అక్షర దర్బార్

ప్రతి అక్షరం.. ప్రజా సంక్షేమం!

## ఎందుకు అక్షర దర్బార్?

- **నిజమైన వార్తలు** : నిష్పక్షపాతంగా, పారదర్శకంగా వార్తలను అందిస్తాం.
- **మీ సమస్యల పరిష్కారం** : స్థానిక సమస్యల నుండి ప్రభుత్వ పథకాల అమలు వరకు, మీ ప్రతి సమస్యను వెలుగులోకి తెస్తాం.
- **సమాజహితమే లక్ష్యం** : ప్రజల గొంతుకగా మారి, సామాజిక బాధ్యతతో పనిచేస్తాం.
- **ఈ-పేపర్ అందుబాటులో** : ఎక్కడ ఉన్నా, ఎప్పుడైనా మీ వార్తలను చదవండి.

డిజిటల్ విప్లవంలో భాగంకండి!

"అక్షర దర్బార్" ఈ-పేపర్ కోసం QR కోడ్‌ను స్కాన్ చేయండి.
వేగంగా, సులభంగా వార్తలను పొందండి.

**ప్రతిరోజూ మీ ఇంటికి, మీ మనసుకి చేరువగా "అక్షర దర్బార్"!**

# మీ నమ్మకమే మా బలం!

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, Padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State.
Editor : VEMULA RAJESHWAR RAO, Email : akshardarbarnews@gmail.com, Office No:7680992278 *RNI NO.TELTEL/2022/81915